GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 331 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 25-07-2024 | పేజీలు : 3

ఏపీలో శాంతిభద్రతలు లోపించాయంటూ నిరసన

- వైఎస్ జగన్ ధర్నా

టీ మీడియా,జులై 24,ఢిల్లీ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఆరోపిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. శాంతి, భద్రతలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ పోరు బాట పడ్డారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా నిరసన గళం వినిపించారు. జంతర్ మంతర్ దగ్గర వైఎస్ జగన్ ధర్నా చేపట్టారు. జగన్‌తో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర కీలక నేతలంతా ధర్నాలో పాల్గొన్నారు. ఏపీలో ఈ మధ్య జరిగిన ఘటనలపై ఫొటో, వీడియో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఏపీలో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ఇవాళ్టి ధర్నాతో ఏపీలో జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలను దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు జగన్. గడిచిన 50 రోజుల్లో 36 మందిని హత్య చేశారని జగన్ మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో పలు జాతీయ పార్టీల నేతల్ని కలిసి రాష్ట్రంలో పరిస్థితిని వివరించి.. మద్దతు కోరనున్నారు.

సీఎం రేవంత్ X కేటీఆర్

- అసెంబ్లీ వేదికగా మాటల యుద్ధం
- అయ్యలు పేర్లు చెప్పి రాలేదన్న రేవంత్
- ఇద్దరం సచ్చుడో.. నిధులు తెచ్చుడో చూద్దాం
- పేమేంట్ సీటులో వచ్చింది మీరేనంటూ కెటిఆర్ కౌంటర్
- సభలో ఆర్టీ(ఫి)సీ

టీ మీడియా, జులై 24, హైదరాబాద్ బ్యూరో : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ అసెంబ్లీలో నేడు జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధ్య వాడీ వేడిగా మాటల యుద్ధం సాగింది.. కౌంటర్ ,ఎన్ కౌంటర్ల మధ్య సభ వేడెక్కింది..ఈ చర్చపై ముందుగా రేవంత్ మాట్లాడుతూ కీలకమైన చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు. కేంద్రాన్ని నిలదీయాల్సిన సమయంలో సభకు రాలేదని విమర్శించారు. మోదీ చూస్తే ఏమైనా అవుతుందేమోనని భయపడుతున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ విషయంలో కేసీఆర్ కుటుంబం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ తమ నిర్ణయం చెప్పాలన్నారు. మొన్న ఢిల్లీకి వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చిందే మీ అభిప్రాయమా? అని చురక అంటించారు. చీకటి ఒప్పందాలతో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తాము అయ్యలు, తాతల పేర్లు చెప్పుకొని పైకి రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. స్వశక్తితో ఈ స్థాయికి ఎదిగామన్నారు.

రాహుల్ గాంధీని అంటున్నారా?: కేటీఆర్ చురక

తమకు ఈ చర్చకు సంబంధించి తీర్మానం కాపీ అందలేదని కేటీఆర్ అన్నారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలన్నారు. సీఎంకు ఓపిక, సహనం ఉండాలని సూచించారు. అయ్యలు, తాతలు అంటూ ముఖ్యమంత్రి అంటున్నారని, అనాలనుకుంటే పేమెంట్ కోటాలో పదవి కొట్టేశారని తాము కూడా అనవచ్చునని చురక అంటించారు. అయ్యల పేర్లు, తాతల పేర్లు చెప్పుకొని వచ్చారని ముఖ్యమంత్రి అంటున్నారని%%% ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారా? అని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ ను ఉద్దేశించి మీరు మాకు మాత్రమే చెబుతున్నారని%%% కానీ అధికార పార్టీని వారించడం లేదని అన్నారు.

చర్చను సమర్థిస్తున్నాం

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న చర్చను తాము పూర్తిగా సమర్థిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో మనకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ అనే పదం కూడా రాలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, అందుకు అక్కడ బీఆర్ఎస్ లేకపోవడమేనని కేటీఆర్ అన్నారు.

8+8=0 అంటూ వ్యంగ్యం!

గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 8, బీజేపీ 8 సీట్లలో గెలిచిన నేపథ్యంలో కేటీఆర్ మాట్లాడుతూ, సాధారణంగా 8X8=16 అవుతుందని, కానీ ఇక్కడ మనకు జరిగింది మాత్రం గుండు సున్నా అని చురక అంటించారు . నిన్నటి బడ్జెట్ చూశాక తెలంగాణలోని ప్రతి బిడ్డకు మనకు జరిగిన అన్యాయం తెలిసిందన్నారు. గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కేంద్రంతో సఖ్యతగా లేనందువల్లే మనకు నిధులు రాలేదని గతంలో ముఖ్యమంత్రి అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని నిలదీశారు.ఢిల్లీ తత్వం ఇన్నాళ్లకు బోధపడిందన్నారు. తెలంగాణ హక్కులు ఎవరు కాలరాసినా మెడలు వంచుతామన్నారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం పోరాడామని, మోదీ ప్రభుత్వంపై పోరాడామని.ఇప్పుడూ పోరాడుతామన్నారు. సభా నాయకుడు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదంటూ రేవంత్ కు ధీటు సమాధానం చెప్పారు

కెటిఆర్ .కేసీఆర్ ఢిల్లీకి వస్తే.. ఇద్దరం సచ్చుడో.. నిధులు తెచ్చుడో చూద్దాం

తెలంగాణ అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్ పై చర్చ జరుగుతోంది. చర్చ జరుగుతున్న సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతుండగా.. హరీశ్ రావు, కేటీఆర్ స్పందించారు. ఢిల్లీలో మంత్రులు ఆమరణ దీక్ష చేయాలని పేర్కొన్నారు కేటీఆర్. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ని ఢిల్లీకి రమ్మని చెప్పండి. నేను కూడా దీక్షలో కూర్చుంటాను. ఇద్దరం సచ్చుడో.. నిధులు తెచ్చుడో చూద్దామన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించామని మేము ఎప్పుడూ చెప్పలేదన్నారు. మేము ఎవ్వరి శవాలపై రాజకీయాలు చేయలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్న ఆయనకు రూ.1 అగ్గిపెట్టే కొనడానికి పైసలు లేవా అని ప్రశ్నించారు. శ్రీకాంతచారి, యాదయ్య లాంటి వారి ప్రాణాలు కోల్పోయేలా తాము వ్యవహరించలేదన్నారు. డేట్ ఫిక్స్ చేయండి. మీరు ఎప్పుడూ వచ్చినా ఓకే.

తెలంగాణ శాసనసభలో ఆర్టీసీపై వాడీవేడి చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై అధికారపక్షం నుంచి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్.. ప్రతిపక్షం తరఫున బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. ఈ క్రమంలో అధికార విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "హరీశ్ రావు సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగానూ వ్యవహరించారు. ఆర్టీసీ కార్మికుల తరఫున మాట్లాడేందుకు సీపీఐ సభ్యుడికి సభాపతి అవకాశం ఇచ్చారు. ఆ పార్టీకి ఛాన్స్ ఇవ్వడాన్ని హరీశ్‌రావు ప్రశ్నించడం, స్పీకర్‌పై వ్యాఖ్యలు చేయడం సరికాదు. ప్రశ్న అడిగిన వారికే మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఎక్కడా లేదు. ఎవరికి ఇవ్వాలనేది స్పీకర్ విచక్షణ. ఆర్టీసీని ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ఉంది. ఒక కార్మిక నేతను తొలగించేందుకు సంఘాలనే గత ప్రభుత్వం రద్దు చేసింది. సభను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించవద్దని బీఆర్ఎస్ నేతలకు మనవి చేస్తున్నా" అని అన్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ "ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారు? ఆర్టీసీని ప్రభుత్వంలో ఎప్పుడు విలీనం చేస్తారు? విలీనంపై ఎప్పటిలోగా అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటిస్తారు?" అని ప్రశ్నించారు.

గృహ జ్యోతి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

- మండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి

టీ మీడియా, జులై 24, హైదరాబాద్ బ్యూరో : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న గృహ జ్యోతి స్కీమ్ కు అర్హత ఉండి కూడా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మండలిలో ఆయన మాట్లాడుతూ.. గృహ జ్యోతి స్కీమ్‌కు అర్హత కలిగిన వారు గతంలో దరఖాస్తు చేసుకోకపోతే గ్రామీణ ప్రాంతాల్లోని వారు సమీప మండల కార్యాలయాల్లో, పట్టణాల్లో ఉన్నవారు డివిజన్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతరంగా జరిగే కార్యక్రమమని అప్లై చేసుకోని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.200 యూనిట్ల లోపు విద్యుత్ ఏ కుటుంబం వాడుకున్నా వారికి జీరో బిల్లులు ఇవ్వడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. గృహ జ్యోతి స్కీమ్ లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయలేదని, గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అలా వచ్చిన దరఖాస్తులను వడబోసి అర్హత కలిగిన వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. .గృహజ్యోతి పథకం ద్వారా ఇప్పటి వరకు 46 లక్షల 19 వేల 236 కుటుంబాలను అర్హులుగా గుర్తించామని భట్టి వెల్లడించారు.. గృహహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వినియోగించేవారికి జీరో కరెంట్ బిల్లులు ఇవ్వడం జరిగిందన్నారు.. డిస్కమ్ ల ద్వారా ఇప్పటి వరకూ జారీ చేసిన గృహజ్యోతి జీరో బిల్లుల వివరాలు. మార్చి 24 నాటికి 33 లక్షల 86 వేల 507. ఏప్రిల్ 4 నాటికి 32 లక్షల 52 వేల 794.మే 24 నాటికి 31 లక్షల 49 వేల 563. జూన్ 24 నాటికి 39 లక్షల 30 వేల 805. జులై 24 నాటికి 42 లక్షల 13 వేల 761. మొత్తంగా ఈ అయిదు నెలల కాలంలో ఒక కోటీ 79 లక్షల 33 వేల 430కి ఇప్పటికీ జీరో బిల్లులు ఇవ్వడ జరిగిందన్నారు డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి భట్టి . 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం గృహజ్యోతి అమలుకోసం రూ.2,418 కోట్లను కేటాయించామని తెలిపారు..గృహజ్యోతి జీరో బిల్లులకు సంబంధించి డిస్కమ్ నెలనెలా ఆ మొత్తాన్ని క్రమం తప్పకుండా ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు.. మార్చి 24కు రూ.98.8 కోట్లు, ఏప్రిల్ 24కు 116.16 కోట్లు, మే 24కు రూ.118.16 కోట్లు., జూన్ 24కు రూ.154.65 కోట్లు. జులై 24కు రూ. 153.17కోట్లు. మొత్తంగా రూ.640.94 కోట్లు డిస్కమ్ కు ఇచ్చామన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లు రద్దు

-ఇచ్చిన హామీ నేరవేర్చాం

-అసెంబ్లీలో సీఎం చంద్రబాబు



టీ మీడియా,జులై 24,అమరావతి: ఏపీ అసెంబ్లీలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆలోచన లేకుండా గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది అని విమర్శించారు. న్యాయవాదులు గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగి పోయాయి.. గత ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి.. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది.. ప్రభుత్వం ఒప్పకుంటే మళ్లీ ప్రైవేటు భూమిగా మార్చేస్తారు.. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది.. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోంది.. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు స్తాం రాజముద్ర వేస్తాం.. సీఎం బొమ్మ వేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారు.. భూ సర్వే ద్వారా వివాదాలు పెరిగాయి అందుకే హోల్డ్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.ఇక, ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉంది అని చంద్రబాబు అన్నారు. ఎంత మంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారు.. గత చట్టం వల్ల ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది ల్యాండ్ ట్రిబ్యూనల్ కు వెళ్లిపోతుంది.. తద్వారా ప్రైవేటు ఆస్తులు లాగేయాలని చూసారు.. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్దంగా ఉంది.. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్లు రాజ్యాంగ విరుద్దంగా ఉందన్నారు. ఈ చట్టానికి సంభందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారు.. మేం వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నాం.. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే 2 ఏళ్లలోపు గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారు.. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళం పాడాలి అని కోరుతున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఢిల్లీలో ముగిసిన వైఎస్ జగన్ దీక్ష

-జాతీయ పార్టీ నేతల మద్దతు..

టీ మీడియా, జులై 24, ఢిల్లీ :లో వైఎస్ జగన్ నిరసన దీక్ష ముగిసింది. దేశ వ్యాప్తంగా 8పార్టీల నేతల మద్దతు లభించింది. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మహారాష్ట్ర నుంచి ఉద్ధవ్ శివసేన, వెస్ట్ బెంగాల్ నుంచి టీఎంసీ, తమిళనాడు నుంచి ఏఐడీఎంకే, ఉత్తరప్రదేశ్ నుంచి సమాజ్ వాదీ పార్టీ, ఢిల్లీ, పంజాబ్ నుంచి ఆమ్‌ఆద్మీ పార్టీ ఇలా పలు పార్టీల నేతలు మద్దతు పలికారు. వీరితోపాటూ జేఎంఎం, ఇండియన్ యూనియన్ ముస్లీజ్ లీగ్, వీసీకే మద్దతు ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్‌లో పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు శివసేన ఉద్ధవ్ వర్గం ఎంపీ సంజయ్ రౌత్. ఏపీలో రక్తపుటేరులు పారుతున్నాయన్నారు. అక్కడి పాలకులకు ఒక్కక్షణం కూడా ప్రభుత్వంలో ఉండే అర్హత లేదన్నారు.ఏపీలోనే కాదు, తమిళనాడులోనూ శాంతిభద్రతల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు ఏఐడీఎంకే ఎంపీ చంద్రశేఖర్. పక్క రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూసి.. జగన్‌కు మద్దతు తెలిపేందుకు ఢిల్లీ వచ్చానన్నారు. పార్టీలన్నీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రావాలన్నారు. ఇక ఉత్తరప్రదేశ్?లో ఈసారి లోక్ సభ ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన సమాజ్ వాదీ పార్టీ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ ధర్నా చేస్తున్న శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు యూపీ మాజీ సీఎం, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న ఆయన.. కార్యకర్తలను హింసించడం సరైన పద్ధతికాదన్నారు. తన కార్యకర్తల కోసం పోరాడుతున్న జగన్‌కు మద్దతుగా వచ్చానన్నారు. తిరిగి మరోసారి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సభ ప్రారంభంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఏపీలో హింసాకాండ చలరేగిపోయిందన్నారు. తనకు మద్దతు పలికిన 8 జాతీయ పార్టీలకు కృతజతలు తెలిపారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు వైసీపీ అధినేత జగన్. ఇవాళ వాళ్లు అధికారంలో ఉన్నారనీ.. రేపు మళ్లీ తాము అధికారంలోకి వస్తామనీ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి దాడులను, హత్యలను, ప్రతీకార రాజకీయాలను ప్రోత్సహించలేదన్నారు. ఏదేమైనా ఢిల్లీ వేదికగా తాను ఏర్పాటు చేసిన నిరసన దీక్షను విజయవంతం చేశారన్నారు. అలాగే తమ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయంపై ముక్తకంఠంతో నినదిస్తూ మద్దతు ప్రకటించారని తెలిపారు.

మంత్రులను మాయచేసేలా సమాధానాలు

-డిప్యూటీ సిఎం పవన్ ఆగ్రహం

టీ మీడియా,జులై 24,అమరావతి : మూడో రోజు బుధవారం ఎపి అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతోన్న వేళ %%% ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొందరు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు మంత్రులను మాయచేసేలా సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మధ్య అసెంబ్లీ లాబీల్లో ఈ అంశంపై చర్చ జరిగింది. కొందరు అధికారులు గత ప్రభుత్వానికి సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదంటూ పవన్ కళ్యాణ్, డోలా శ్రీ బాలవీరాంజయనేయ స్వామి మండిపడ్డారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టగా, సభలో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారుల సరైన సమాచారం ఇవ్వలేదన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపు విషయంలో అధికారులు ఇచ్చిన సమాచారంపై తీవ్ర అసంతఅప్తి వ్యక్తం చేశారు. శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు సరైన వివరాలు లేకుండా..'అవును.. కాదు.. ఉత్పన్నం కాదు' అంటూ అధికారులు సమాధానం ఇవ్వడంపై పవన్ కళ్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు పొడిపొడిగానే చెప్పాలనే నిబంధన ఏమైనా ఉందా ? అని పవన్ ప్రశ్నించారు. అనుబంధ పత్రాల్లో కాకుండా సభ్యులకు ఇచ్చే సమాధానంలోనే వివరాలు ఉండేలా చూడాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు విషయంలో ప్రశ్నలకు అధికారుల సమాధానంపై మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అసంతఅప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఈ అవకతవకలపై సరైన సమాచారం ఇవ్వలేదని.. పూర్తిస్థాయిలో వివరాలు అందజేయాలని ఇవ్వాలని వారిని ఆదేశించారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కు ఘన స్వాగతం

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి ఎన్నికై వనపర్తి పట్టణానికి మొదటి సారిగా వచ్చిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. పట్టణంలో మర్రికుంట దగ్గరఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎన్నికై మొదటిసారిగా వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా వారికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్లపాక మహేష్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ శ్రేణులు అందరూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.పట్టణంలో మర్రికుంట నుండి బైక్ ర్యాలీతో బయలుదేరి రాజీవ్ గాంధీ చౌరస్తాలో విగ్రహానికి పూల మాలలు సమర్పించారు. శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ సన్మాన కార్యక్రమం దగ్గరికి ర్యాలీగా బయలుదేరడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీస్ చైర్మన్ బాధితులు తీసుకొని మొదటిసారిగా వనపర్తికి వచ్చిన సందర్భంగా వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఘన సాగతం పలికినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శివసేన రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు వారికి ప్రత్యేకంగా వనపర్తి నియోజకవర్గం తరఫునుంచి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. శివసేన రెడ్డి వనపర్తి నియోజకవర్గం పెద్దగూడెం గ్రామానికి చెందిన నాయకుడు కావున వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్స్ గాని క్రీడలకు సంబంధించింది అన్ని వనపర్తి నియోజకవర్గానికి ఫస్ట్ ప్రియార్టీ ఇవ్వాలని శివసేన రెడ్డిని కోరడం జరిగింది . శివసేన రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పరిపాలించి యువకులను తప్పుదారి పట్టించడం జరిగింది. యువకులకు మత్తుకు బానిస చేయడం జరిగిందికొంతమంది నవ్వుకుంటూ మాట్లాడి వెన్నుపోటు పొడిచే వాళ్లు ఉన్నారు అలాంటి వాళ్లను సమయాన్ని బట్టి ఎక్కడ తాటతీయాల్లో అక్కడ తీస్తాం కావున కరుడు కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ గుర్తుపెట్టుకుంటాం వారికి సముచిత స్థానం కల్పిస్తాం. అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పీసీసీ డెలిగేట్ , మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని మండలాల అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

సింగరేణి సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

లోక్ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

టీ మీడియా, జులై 24, ఢిల్లీ : సింగరేణి కాలరీస్ కంపెనీ సంక్షేమానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేటీకరణ చేయబోదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. లోక్ సభ సమావేశాల్లో భాగంగా ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎంపీ గడ్డం వంశీ అడిగిన బొగ్గు మంత్రిత్వ శాఖకు సంబంధించిన అనుబంధ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమాధానమిచ్చారు. సింగరేణి సంక్షేమానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ ప్రజలకు, సింగరేణి ఉద్యోగులకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. లో కేంద్ర ప్రభుత్వ వాటా 49% కాగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో తెలంగాణ ప్రభుత్వం 51% వాటాను కలిగి ఉందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వివరించారు. ప్రైవేటికరణ చేయాలంటే.. వాట ఎక్కువగా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకం అవుతుందన్నారు. అయినప్పటికీ, భారత ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి చేయడాన్ని కొనసాగిస్తుందని.. ప్రైవేటీకరించే ఉద్దేశం లేదని స్పష్టంచేశారు. మోడీ ప్రభుత్వం సింగరేణిని అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని హామీనిచ్చారు. తెలంగాణ ఇంధన వనరులను భద్రపరచడం.. దాని అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అన్ని అడ్డంకులను పరిష్కరించడం ద్వారా %రాజజూ% పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసే దిశగా ఇటీవలి ప్రయత్నాలు నైని బొగ్గు గనుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలలో చూడవచ్చని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్‌లో బొగ్గును క్యాప్టివ్ వినియోగం కోసం 13.08.2015న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కి సంవత్సరానికి 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఒడిశాలోని నైనీ బొగ్గు గని కేటాయించినట్లు తెలిపారు. ఈ గని అక్టోబర్ 2022లో స్టేజ్-%××% ఫారెస్ట్ క్లియరెన్స్ అందిన తర్వాత అటవీ భూమిని అప్పగించడంలో అసాధారణ జాప్యాన్ని ఎదుర్కొంటోందని.. ఇది గని కార్యాచరణను ఆలస్యం చేసిందన్నారు.

ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : కల్వకుంట్ల.తారక రామారావు 48వ జన్మదినం సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యువజన నాయకులు వజ్రల రమేష్ శుభాకాంక్షలు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంచినారు.ఈ మాట్లాడుతూ వారు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్న కె.టి.ఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

టీ మీడియా, జులై 23, రామకృష్ణాపూర్‌బీ క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి,కేటీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా రమేష్, కంభగోని సుదర్శన్ గౌడ్, పార్టీ నాయకులు,కార్యకర్తలు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

చెంచులక్ష్మి గూడెంలో జాతర ఉత్సవాలు

టీ మీడియా, జూలై 24, మహానంది: మహానందిలోని తెలుగు గంగ బర్రెల బ్రిడ్జి సమీపంలోని చెంచులక్ష్మి గూడెంలో జాతర ఉత్సవాలు మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు వైభవంగా జరిగాయి. మహిళలు బోనాలు ఎత్తుకొని అల్లురమ్మ, ధూమ్రాలమ్మ, సుంకులమ్మ అమ్మవార్ల ఆలయాలకు చేరుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాత్రి అగ్నిగుండం ప్రవేశంలో మహిళల భక్తులు పాల్గొని, ఎంతో కన్నులవిందుగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పలు గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

నివాళులు అర్పించిన జిల్లెల ఆదిత్యరెడ్డి

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామంలో భార్య భర్తలు సోడా వెంకటయ్య,చిట్టెమ్మ ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి చికిత్స పొందుతూ బుధవారం మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కుటుంబ సభ్యులకు ఓదార్చి భరోసా ఇస్తూ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేసిన జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : రేవల్లి మండలం గౌరీదేవి పల్లి గ్రామంలో గుడిపల్లి 3 ప్రాజెక్ట్ నీటిని వ్యవసాయ భూములకు విడుదల చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . అనంతరం రేవల్లి మండలంలో గౌరీ దేవిపల్లి గ్రామంలోని కట్టపైన కాటమయ్య దేవుని దర్శనం చేసుకున్న చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జి పనులు పరిశీలించిన మాజీ మంత్రి

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా, వనపర్తి మండలం చినగుంటపల్లి,అంకూరు మధ్య నిర్మాణంలో ఉన్న హైలెవల్ బ్రిడ్జి పనులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సాగునీళ్ళు అందుబాటులోకి వచ్చినాయని అందుకు అనుగుణంగా నీళ్ళ సరఫరా మరియు రవాణా సౌకర్యాలు మెరుగుపడటానికి నియోజకవర్గంలో అనేకహైలెవల్బ్రిడ్జిలను నిర్మించడం జరిగింది.అందులో కొన్ని పూర్తి అయినాయి కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయి వాటిని వేగంగా పూర్తి చేయుటకు కాంట్రాక్టర్లు కృషి చేయాలని అధికారులు అందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలిశ్వర్ రెడ్డి, పురేందర్,చిట్యాల.రాము ఉన్నారు.

గ్రామాగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలు ఆవిష్కరణ చెయ్యాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి)వనపర్తి జిల్లా కన్వీనర్,గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అన్ని అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం గ్రామగ్రామాన చేపట్టాలి. అలాగే జెండా గద్దెలు గ్రామగ్రామాన నిర్మించి జెండాలు గ్రామగ్రామాన ఆవిష్కరణ చెయ్యాలి. 30 యేండ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చింది. వచ్చే ఆగస్టు నెల ఆఖరి వారంలో సుప్రీం కోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి నాయకుడు గ్రామగ్రామాన కమిటీ నిర్మాణాలు బలంగా, సంస్థాగతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియచేయడం జరిగింది. ఈ సమావేశంలో మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జపాగ మాసన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దండు శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎనముల వెంకటేశ్వర్లు మాదిగ ,మ్మార్పీఎస్ మదనాపురం మండల కన్వీనర్ సిరివాటి శ్రీనివాసులు, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు ఎస్ .రామకృష్ణ, బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి మొలకలపల్లి పరుశరాముడు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గంధం లక్ష్మయ్య మాదిగ,వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు బండారి విష్ణు, ఎమ్మార్పీఎస్ నాయకులురాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకే అపనిందలు

-ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై అపనిందలు మోపుతున్నారని రైతు రుణమాఫీలో అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ అవుతుందని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి బ్యాంకులో రైతులు ఆనందంగా వారి వారి రుణమాఫీ ఖాతాలను పునరుద్ధరించుకుంటున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపేర్కొన్నారు.బుధవారం ఆయన గోపాల్పేట మండలంలోని గ్రామీణ వికాస్ బ్యాంకును సందర్శించి బ్యాంకు వద్ద ఉన్న పలువురు మహిళ రైతులతో ఆయన మాట్లాడారు.వారికి లక్ష రూపాయల రుణమాఫీ అయిందని మహిళ ఎంతో ఆనందంతో ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉచిత బస్ ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేసారుఅనంతరం ఎంఎల్ఏ బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు.రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు అవసరమున్న ప్రతి ఒక్కరికీ తిరిగి రుణం అందించాలని ఎంఎల్ఏ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దహన సంస్కారాలు అమలు చేయాలి

టీ మీడియా, జులై 24, గోదావరిఖని ప్రతినిధి: రామగుండం కార్పొరేషన్ పరిధిలో గోదావరి నది తీరాన హిందూ స్మశాన వాటికలో అంతక్రియలు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించాలని, పేద, మధ్యతరగతి వారు ఎవరైనా మృతిచెందితే వారి అంతక్రియలు బంధువులు నిర్వహించాలంటే వ్యాపారంలా మారిపోయిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్ అన్నారు. బుధవారం ఆర్ జీవన్ జీఎం చింతల శ్రీనివాసుకువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దెలదినేష్ మాట్లాడుతూ గోదావరిఖని స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరువైనాయని ఎవరైనా మరణిస్తే బంధువులకు భారం తప్పడం లేదన్నారు. రామగుండం నగరపాలక సంస్థ గత 20- 20 సంవత్సరం నుండి 20 -24 ఏప్రిల్ వరకు ఉచితం గా అంత్యక్రియలు నిర్వహించారని తెలిపారు. గతంలో లాగానే ఉచితంగా దహన సంస్కారాలు సింగరేణి యాజమాన్యం ద్వారా నిర్వహించాలన్నారు. సింగరేణి యాజమాన్యం ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని జిఎం చింతల శ్రీనివాసులు కోరారు. గంగానగర్ పెట్రోల్ బంక్ నుండి స్మశాన వరకు వీధి దీపాలతో పాటు నూతన రోడ్డు వేయించాలని, స్మశానం లోపల సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. ప్రజల బాధలను అర్థం చేసుకొని సింగరేణి యాజమాన్యం స్పందించి ఉచిత దహన సంస్కారాలు అమలు పరచాలని స్మశానంలో కనీస సౌకర్యాలు అమలు చేయాలని సింగరేణి సి అండ్ ఎండి బలరాం ను కోరామని పేర్కొన్నారు. సానుకూలంగా ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్ స్పందించారని తెలిపారు. జియంతో పాటు అధికారులు,అంజనేయ ప్రసాద్, మరియు సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

టీ మీడియా, జులై 24, గోదావరిఖని ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం రామగుండం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన మేము సైతం కేటీఆర్ బాటలో కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి డివిజన్లో కేటీఆర్ జన్మదిన వేడుకలను చేపట్టామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శ్రీ ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదికలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఆశ్రమాలలో చెద్దర్ల పంపిణీ కార్యక్రమాలు చేశారు. ప్రధాన కూడాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తిలక్ నగర్లో పారిశుద్ధ కార్మికుల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. టిఆర్ఎస్ పాలనలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలను పెంచి వారికి అండగా నిలిచిన నాయకులు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కృష్ణవేణి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడకుండా సమస్యలను పరిష్కరించాలి

-జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

టీ మీడియా, జులై 24, మహానంది: ప్రజలకు రెవెన్యూ విభాగంలో పనిచేసే సిబ్బంది ఎటువంటి అవినీతికి పాల్పడకుండా, రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నూతన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. మహానంది తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు రికార్డులు పరిశీలించి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, వీఆర్వోలకు జాయింట్ కలెక్టర్ పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. మహానంది గ్రామ శివార్లలో, ఆలయ పరిసరాలలో చిరుత సంచారం గూర్చి ఆరా తీసి దానిని పట్టుకునే విధంగా డి ఎఫ్ ఓ తో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. ముందుగా మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి వారిని నంద్యాల నూతన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈవో ఓంకారం వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి, తహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు,విఆర్వోలు వెంకట రాముడు, చంద్రశేఖర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేసిన అధికారులు..

టీ మీడియా, జూలై 24, మహానంది: మహానంది మండలం ఆర్.ఎస్. గాజులపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుపతిరావు, కోఆర్డినేటర్ జెస్సి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, పాలు, గుడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందజేయాలన్నారు. అనంతరం వారి తల్లిదండ్రులతో భేటీ బచావో, భేటీ పడావో సమావేశం నిర్వహించి, పిల్లలందరికీ మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా గర్భిణీలకు పోషకాహారం అందిస్తున్నారా లేదా తదితర విషయాలపై ఆరా తీశారు.మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు, వాటి సద్వినియోగం గురించి తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం.

టీ మీడియా జూలై 24 చిన్నంబావి: చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్, పత్రిక సమావేశం లో మాట్లాడుతూ మోదీ తన ఇద్దరు మిత్రుల కోసం ప్రవేశ పెట్టినట్లుగా ఉందని కేంద్ర బడ్జెట్ ను ఉద్దేశించి ఆయన అన్నారు. బిహార్, ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ కేటాయింపుల్లో పెద్ద పీట వేసిన నేపథ్యం లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇద్దరు మిత్రులను సంతోష పెట్టడం మినహాయిస్తే ఇంకేమీ చేయ లేదు అని 140 కోట్ల జనాభా ను పూర్తి గా విస్మరించారు. భారత్ దేశ బడ్జెట్ 48,20,512 లక్షల కోట్లుగా ప్రకటించారు.కానీ తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, హరియాణా, పంజాబ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశారు అని అన్నారు. తమకు ఎక్కడ అవసరం ఉందో. అక్కడ మాత్రమే కుర్చీ కోసం కేటాయింపులు చేశారు అని ఆయన అన్నారు.

రక్షణ పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

టీ మీడియా, జులై 24, గోదావరిఖని ప్రతినిధి: రక్షణ పరంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సూచించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు పాదరక్షలు, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ కార్మికులతో పాటు, పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్స్ కార్మికులందరికీ కూడా రక్షణ పరికరాలతో పాటుగా పాదరక్షలు సబ్బులు, కొబ్బరినూనె బెల్లం తదితరు వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, నగరపాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం

టీ మీడియా, జులై 24, గోదావరిఖని ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు అభివృద్ధి పనులు నిర్వహణలో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అంతక ముందు మల్కాపూర్ లోని ఎఫ్ ఎస్ టిపి సందర్శించారు. ఆయనతోపాటు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అరుణాశ్రీ, కమిషనర్ శ్రీకాంత్, ఎస్ ఈ చిన్నారావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఉన్నారు.

నాటు సారా స్వాధీనం

టీ మీడియా, జూలై 24, మహానంది: 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు మహానంది ఎస్ఐ జి. నాగేంద్రప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారని తెలి

బడ్జెట్ మీ పాలనను కాపాడుతుంది.. కానీ దేశాన్ని రక్షించదు

-తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్

టీ మీడియా, జులై 24, చెన్నై: ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర హెచ్చరిక చేశారు. పాలనపై దృష్టి సారించడం కంటే ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఇలాగే కొనసాగిస్తే ఒంటరిగా మిగిలిపోతారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25లో ఎన్డీయే ఏతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను విస్మరించారంటూ కేంద్రంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బుధవారం ఎక్స్ వేదికగా స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు అయిపోయాయని, ఇక దేశం గురించి ఆలోచించాలని హితబోధ చేశారు. "బడ్జెట్-2024 మీ పాలనను కాపాడుతుంది. కానీ దేశాన్ని రక్షించదు. ప్రభుత్వాన్ని నిష్పక్షపాతంగా నడిపించండి. లేదంటే మీరు ఒంటరి అయిపోతారు. మిమ్మల్ని ఓడించిన వారి విషయంలో ఇంకా ప్రతీకారానికి పోవద్దు. మీ రాజకీయ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపిస్తే ఒంటరిగా మిగులుతారు" అని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. కాగా బడ్జెట్ కేటాయింపులను నిరసిస్తూ ఇండియా కూటమి పార్టీలు పార్లమెంట్‌లో ఈ రోజు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళనల్లో భాగస్వామ్య పార్టీ అయిన డీఎంకే ఎంపీలు కూడా పాల్గొన్నారు.

పాఠశాలకు ఎలక్ట్రిక్ బెల్ ప్రదానం

-రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : మనిషి మనుగడ కోసం జీవ గడియారం ఎంత ముఖ్యమో, పాఠశాల సమయసారిణి , సక్రమ నిర్వహణకై బడి గంట అంతే ముఖ్యం. పాఠశాల టైం టేబుల్ ప్రకారం విద్యాభ్యాసం కోసం, బడిలో అందరూ - అలెర్ట్ గా విధులు నిర్వహించడానికి ప్రధాన ఆధారం బడి గంటే. అంతటి ప్రాధాన్యత గల బడి గంట మోగించడానికి పాఠశాలకు ఒక అటెండర్ ఉండడం ఎంతగానో అవసరం. కానీ జిల్లా పరిషత్ హై స్కూల్ అజ్జకొల్లు పాఠశాలకు ఇంత వరకు అటెండర్,స్వీపర్ పోస్ట్,,వాచ్మెన్ పోస్ట్ గాని మంజూరు కాలేదు. ప్రతిరోజూ కత్తి మీది సాములా, రకరకాల పనులు నిర్వహించే హెడ్ మాస్టర్ కు పాఠశాల సక్రమ నిర్వహణకై, సమయసారిణి ప్రకారము, ప్రతి పీరియడ్ కు బడి గంట మోగించడం ఎంతో ఇబ్బందిగా ఉండేది. గతంలో పనిచేసిన మాజీ ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్ తన హయాంలో, స్వంత ఖర్చుతో ఒక ఎలక్ట్రిక్ బెల్ ఏర్పాటు చేసుకొని , పాఠశాల కార్యక్రమాలను సౌలభ్యంగా నిర్వహించారు.కానీ కాల ప్రవాహంలో ఆ బడి గంట చెడిపోయింది. బడి గంట లేని ఇబ్బందిని గుర్తించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు షేఖ్ ఫరూఖ్ హుస్సేన్ కి సరికొత్త ఎలక్ట్రిక్ బెల్ ను పాఠశాల అవసరాల నిమిత్తం ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అజ్జకొల్లు మాజీ ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్ మాట్లాడుతూ తాను పనిచేసిన కాలంలో విద్యార్థులకు నేర్పిన సబ్జెక్టు విషయాలు గాని, మోటివేషన్ మాటలు గాని పాఠశాల బడి గంట మోగిన ప్రతి టైంలో విద్యార్థుల చెవిలో మారుమ్రోగాలని , తద్వారా విద్యార్థులు - క్రమ శిక్షణతో మంచి విద్యనార్జించి ఉత్తమ పౌరులుగా తయారు కావాలని హితబోధ చేశారు. షేఖ్ ఫరూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ రిటైర్డ్ అయిన పిల్లల కోసం పాఠశాల అభివృద్ధి కోరకు పాఠశాలకు ఎలక్ట్రిక్ బెల్ ప్రదానం చేసి తన సహాయ సహకారాలు అందిస్తున్నందుకుఅతీఖ్ అహ్మద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పులి నాగమణి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

టీ మీడియా, జులై24, పెద్దపల్లి బ్యూరో: శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఎంఈఓ పులి మల్లారెడ్డి సతీమణి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లి కీర్తిశేషులు పులి నాగమణి జ్ఞాపకార్థం 80 మంది విద్యార్థిని విద్యార్థులకు చేతిరాత పుస్తకాలు క్రేయాన్స్ పెన్సిల్లు తదితర వస్తువులు అందజేసి విద్యార్థినీ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి వారి తల్లిదండ్రులు కోరుకున్న ఆశయాలను నెరవేర్చాలని మీకు ఎటువంటి సమస్యలు ఉన్నట్లయితే తమరిని సంప్రదించ వలసిందిగా పులి ఇంద్రకరణ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఇలాంటి రాత పుస్తకాలను అందించినందుకు వెన్నంపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పులి ఇంద్రకరణ్ రెడ్డి, మోట్లపల్లి మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పల్లవి, మల్లికార్జున్, సుమలత, సుహాసిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమ్య, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముందుకొచ్చిన సముద్రం

టీ మీడియా,జులై 24,యు.కొత్తపల్లి (కాకినాడ) : కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్రం సాధారణ సమయంలో కన్నా బుధవారం ముందుకు వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఉప్పాడ సముద్రం బురదగా ఉండడంతో పాటు, నీటిమట్టం పెరిగింది. సుబ్బంపేటపల్లి పేట, సూరాడ వేటలో సముద్రం ఉరకలు వేస్తూ సముద్రపు అలలు జియో ట్యూబును తాకడం, ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డుకు అతి దగ్గరలో సముద్రం రావడం విచిత్రంగా ఉండడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ఆశ్చర్యానికి లోనవుతూ ఆసక్తిగా చూస్తున్నారు. సముద్రం ముందుకు వచ్చిందంటే రానున్న రోజుల్లో మరిన్ని తుఫాన్లు వస్తాయని పలువురు చెబుతున్నారు.

వివక్షపూరిత బడ్జెట్

-ఇండియా బ్లాక్ నేతలు నిరసనలు

టీ మీడియా,జులై 24,న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థికమంత్రి మంగళవారం లోక్‌సభలో 2024-25 బడ్జెట్ వివక్షపూరితంగా వుందని ఇండియా బ్లాక్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం ఉదయం పార్లమెంట్ వద్ద నిరసన తెలిపారు. 'ప్రతిపక్ష వ్యతిరేక కుర్సీ బచావో బడ్జెట్ ముర్దా బాద్' అంటూ ప్రతిపక్షనేతలు నినాదాలు చేశారు. ఈ నిరసనల్లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపి సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టిఎంసి ఎంపి డోలా సేన్‌లు పాల్గొన్నారు.మోడీ నేతృత్వంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మోసపూరిత బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా పార్లమెంటులోనూ నిరసన తెలుపుతాం అని ఆయన పేర్కొన్నారు.అయితే, బడ్జెట్‌పై చర్చించేందుకు ఇండియా బ్లాక్ నేతలు మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని ఖర్గే నివాసంలో భేటీ అయ్యారు. బుధవారం ఉదయం పార్లమెంటు వద్ద నిరసన తెలపాలని నిర్ణయం తీసుకున్నారు.

మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు బాధ్యత వహించాలి

ఎబిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి

టీ మీడియా, జులై 24,వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎన్విఆర్ బ్యాంకెట్ హాల్ లో బుధవారం జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సీతారాములు వారి కుటుంబ సభ్యులు ఏ.కావ్య ,ఏ. భవ్య గజమాలతో సత్కరించారు. ముఖ్య అతిథి డా. మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు హోం శాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే వ్యవహారాల్లో తలామునకులై ఉన్నాడని మహిళలపై ఏ చిన్న అగాయిత్యం జరిగిన మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారంలోకి వస్తే బెల్టు షాపులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే దిశగా ఆలోచిస్తుంది కానీ బెల్ట్ షాపులను ఎత్తివేసే ఆలోచన చేయడం లేదని ప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేసే వరకు మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.ఆగస్టు నుంచి జాతీయ పార్టీ ఆదేశం మేరకు ప్రతి నాయకురాలు కూడా పోలింగ్ బూత్ లో అత్యధిక సంఖ్యలో మహిళల సభ్యత్వం చేయించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ మహిళల కోసం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ బేటి బచావో బేటి పడావో గర్భిణీలకు పౌష్టికాహార సరఫరా ద్వారా మాతృత్వ మరణాల తగ్గుదల మహిళా ఉద్యోగులకు 24 వారాల ప్రసూతి సెలవులు డ్రోన్ దీదీ యోజన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తదితర సం సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి బిజెపి గెలిచేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు.

మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగే విధంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అనవసర విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని గతంలో తెలంగాణకు ఎన్ని నిధులు నరేంద్ర మోడీ మంజూరు చేశారో కాంగ్రెస్ వారు ఆలోచించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందలేదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి ఎన్.జ్యోతి రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.అలివేలు, మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు సూగూరు లక్ష్మి, అరుణ, కవిత, పద్మమ్మ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు, బండారు కుమారస్వామి, పట్టణాధ్యక్షులు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాము, పి ఎమ్ రాము, విజయ్, రాఘవేందర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు

ఎరాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్ ఆధ్వర్యంలో వికసిత భారత్ లక్ష్యాలుగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.48.20 లక్షల కోట్ల బడ్జెట్ స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, అధ్యక్షులు సీతారాములు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా, వనపర్తి పట్టణ మహిళా బిజెపి అధ్యక్షురాలు కవిత కవిత యాదవ్, సుగూరు లక్ష్మి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కొమ్ము శామ్యూల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుగురు రాము, రాయన్న సాగర్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, ఏం రాము శివ బొడ్డుపల్లి వెంకటేష్ రఘు కొండన్నరాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు కుమారస్వామిమేకల శిల్పా రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశం లో అతి పెద్ద దేశంగా2030వ సంవత్సరం దేశంలోనే యావత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ దిశగా తీసుకెళ్లాలని వరకుపేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతి వికసిత భారత్ లక్ష్యాలుగా తీర్చిదిద్దడానికి కావాల్సిన ఉపాధి, ఉద్యోగ, మౌలిక వసతులు, నైపుణ్యం, పారిశ్రామికీకరణ లాంటి ప్రధాన అంశాలకు బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఏర్పడ్డాక ఆరు గ్యారంటీలుని ఇచ్చి ఇంతవరకు అమలు చేయక పోవడం సిగ్గుచేటు అని తెలియజేశారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధానమైన మూలధన వ్యయం కోసం ఈ ఏడాది రూ.11.11 లక్షల కోట్లు కేటాయించారు. దేశ ఆర్థిక పురోగతి ఇక పైనా కాంతులీనుతూనే ఉంటుందని నిర్మల చెప్పారు. రాష్ట్రాలూ తమ పరిధిలో మౌలిక వసతులను అభి వృద్ధి చేసుకోవడానికి రూ.1.5 లక్షల కోట్ల లక్షల కోట్ల వడ్డీరహిత రుణాలు ఇవ్వనున్నట్లు ప్రక టించారు. 2025-26 సంవత్సరంలో విత్తలోటు స్థూల జాతీయోత్పత్తిలో 4. 9 శాతం ఉంటుందన్నారు. పర్యావరణానికి పెద్దపీట వేస్తూ అధునాతన 'అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లు' నిర్మించాలని నిర్ణ యించారు. పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించేందుకూ లక్ష్యాలు నిర్దేశించారు. బడ్జెట్ అన్నివర్గాలకు మేలు చేసేలా ఉందని స్పష్టం చేశారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

టీ మీడియా , జులై 24, పెద్దపల్లి బ్యూరో : పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. తెలంగాణలో ముఖ్యంగా ఐటీ రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన వారు అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నిదానపురం దేవయ్య మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసిలు సువర్ణ చంద్రు, జెట్టి దేవయ్య, దేవస్థానం డైరెక్టర్ మూడేత్తుల శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్నాల శ్రీనివాస్ మేడిద రాజ్ కుమార్ పందిళ్ళ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు దర్మల రవి సువర్ణ బిట్టు తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

లి క్యాన్సర్ పేషెంట్ కి ఆర్థిక సాయం

టీ మీడియా, జులై 24, గోదావరిఖని ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం లో భాగంగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్లహరీష్ రెడ్డి పిలుపు మేరకు ఫౌండేషన్ రామగుండం టీమ్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గత 15 సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 42వ డివిజన్ కి చెందిన గూడూరి సుశీల అనే మహిళకు వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రామగుండం నియోజకవర్గ నిర్వాహకులు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడానికి ఎప్పుడు ముందుంటుందని, ప్రజలందరూ కూడా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ మహిళలకు రక్తాన్ని అందించడంలో తమ వంతు సాయాన్ని అందించాలని, స్వచ్ఛందంగా ఇతరుల కోసం చేసే ఈ మంచి కార్యక్రమానికి అందరు సహకారం అందించాలని వారు కోరారు. ఫౌండేషన్ రామగుండం ఇన్చార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఫౌండేషన్ సభ్యులు శివ, రవీంద్ర చారి, శ్రీనివాస్ గౌడ్, అరుణ్, ఎండీ అనాస్, బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

టీ మీడియా, జులై 24, వనపర్తి బ్యూరో : కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినం సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు.మొదట పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంచినారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కె.టి.ఆర్ ప్రాణాలకు తెగించి ఉద్యమం చేశారని మా భవిష్యత్తు తరాల నాయకుడు ప్రజల సమస్యల ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్న కె.టి.ఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, గ్రంధాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్ బండారు.కృష్ణ,నాయకులు ఉంగ్లమ్. తిరుమల్, నీలస్వామి,సూర్యవంశపు. గిరి,స్టార్.రహీమ్, సునీల్ వాల్మీకి, దెవర్ల.నరసింహ,యుగంధర్ రెడ్డి, నందిమల్ల.రమేష్,మురళీ సాగర్, నందిమల్ల.రవి,కవిత, జోహేబ్,శిరిగిరి. మన్నెం,అరీఫ్,పాషా,గొర్ల. బాలయ్య,చంద్రయ్య,అఖిలెందర్, నందిమల్ల.సుబ్బు, లోకాజీ, నక్క.మహేష్,ఇంతియాజ్, అలీం,టి.శ్రీను,సత్యం ,రవి,వజ్రాలరమేష్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బడ్జెట్

తొలిసారి సభకు గులాబీ బాస్

టీ మీడియా, జులై 24, హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ప్రతిపక్షనేత కేసీఆర్ రేపు అసెంబ్లీకి రానున్నారు. రేపు ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. దీంతో కేసీఆర్ సభకు హాజరై ఇందుకు సంబంధించిన చర్చలో ఆయన పాల్గొననున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ సభకు ఒక్కసారి కూడా హాజరుకాలేదు. రేపు ప్రతిపక్షనాయకుడి హోదాలో కేసీఆర్ తొలిసారిగా సభకు హాజరుకానున్నారు. దీంతో కేసీఆర్ ఏం మాట్లాడుతారు? రేవంత్ సర్కార్ పై ఎలాంటి విమర్శలు చేస్తారు? అన్న అంశంపై తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరు అవుతారా? కారా? అన్న అంశంపై చర్చ జరుగుతోంది. ఓ దశలో కేసీఆర్ పార్లమెంట్ కు పోటీ చేస్తారన్న ప్రచారం కూడా సాగింది. ఎంపీగా విజయం సాధించిన తర్వాత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారన్న చర్చ సాగింది. అయితే ఆయన ఎంపీగా పోటీ చేయకపోవడంతో ఆ ప్రచారానికి బ్రేక్ పడింది. కాంగ్రెస్ నాయకులు సైతం కేసీఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని అనేక సార్లు సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

చుక్కలు చూపిస్తున్న టమాటాధర

-ఏకంగా రూ.100

టీ మీడియా,జులై 24,హైదరాబాద్ : సాధారణంగా వర్షాకాలంలో కూరగాయల ధరలు తగ్గాలి. కానీ ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా ఉంది. కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా అందరూ మెచ్చే టమాట ధర ఏకంగా సెంచరీ కొట్టింది. సామాన్యులకు 'టమాటా' చుక్కలు చూపిస్తోంది. కిలో ధర రూ.100 పలుకుతుండటంతో చాలా మంది టమాటాకు టాటా చెబుతున్నారు. హైదరాబాద్లో రైతు బజార్లలోనూ నిర్ణయించిన ధరకు మించి విక్రయాలు సాగిస్తున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. కిలో రూ.51 ఉంటే రూ.70కి తగ్గకుండా అమ్ముతున్నారని.. ఇదేంటని ప్రశ్నిస్తే పుచ్చులు, మచ్చలున్న, మెత్తటి టమాటాలు తీసుకోవాలంటున్నారని వాపోతున్నారు. ఇక బహిరంగ మార్కెట్‌లో రూ.90 నుంచి రూ.100 వరకు విక్రయాలు సాగిస్తుం డటంతో చాలా మంది మధ్యతరగతి వినియోగదారులు అసలు టమాటాల వైపే చూడటం లేదు.ప్రతిరోజూ నగరంలో రైతుబజార్లకు 6వేల క్వింటాళ్ల టమాటాలు వచ్చేవి. తొలకరి పంట చేతికందక ప్రస్తుతం 2.5 నుంచి 3వేల క్వింటాళ్లే వస్తోంది. దీంతో డిమాండ్ పెరిగి ధర కొండెక్కిందని వ్యాపారులు అంటున్నారు. సెప్టెంబరు వరకు దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ధరలు ఇలాగే ఉండే అవకాశముందని చెబుతున్నారు.